# వెన్నెల నాటకాలు

నానమ్మ గారి ఊరు బందరు మంగినపూడి సముద్రతీరంలో , అమ్మమ్మగారి ఊరు చల్లపల్లి దగ్గరలోని హంసలదీవి తీరంలోను మా చిన్నప్పుడు ప్రతి వైశాఖ పౌర్ణమికీ, సిందు వెన్నెలలో రెండు మూడు రోజులు ఈ "వెన్నెల నాటకాలు" ప్రదర్శిస్తూ ఉండేవారు.

ఇసుక దిబ్బల మీద తులసి కొమ్మలు పాతి , ఆ పాతిన తులసి కొమ్మల చాటున గోపికాలీలలను ప్రదర్శించేవారు. ఒక మాస్తరు భజన గీతాల మాదిరి ఉండే పాటలు పాడేవారు. పీటికి బృందావన గీతాలు అని కూడా పేరు ఉండేది. ముఖ్యంగా పిల్లలే ప్రధాన పాత్రధారులు ఈ నాటకాలలో. పెద్దలు అంతా చూసి ఆనందించేవాళ్ళు అన్న మాట.

బాలలందరూ కృష్ణుడి వేషంలోను, బాలికలందరూ గోపికల వేషంలోనూ ఒకే రంగు బట్టలు వేసుకుని గీతాలు పాడుకుంటూ ఈ నాటకాలు ఆడేవారు. భలేగా ఉండేది. రెండు మూడు రోజుల ప్రదర్శనే అయినా పిల్లలకి , పెద్దలకి ఆటవిడుపుగా ఉండేది. రాత్రిపూట ఆ వెన్నెలలో , సముద్ర తీరంలో కూర్చుని ఈ పిల్లకాయల ఆటలు అవీ చూస్తూ పెద్దవాళ్ళు మురిసిపోయేవారు అని వేరే చెప్పఖ్ఖరలేదు అనుకుంటా...ఈ నాటకాలలోని గీతాల యొక్క సాహిత్యం మీకు ఎవరికన్నా వివరంగా తెలిస్తే పంపించమని విన్నపము

మీ వంశీ

Keywords: manginapUDi samudra tIram, bandar, hamsaladIvi, challapalli, vennela nATakAlu, vennela nATakamulu, bhajana gItAlu, brundAvana gItAlu, bRndAvana gItamulu



PDF created with pdfFactory trial version www.pdffactory.com